# వాతావరణంలో మార్పులతో ప్రజాజీవనంపై పెను ప్రభావం

- క్లైమేట్ చేంజ్ జాతీయ అంతర్జాల సదస్సులో వక్తలు

**దిశ, ఖమ్మం బ్యూరో:** వాతావరణంలో మార్పులు ప్రజాజీవనంపై పెను ప్రభావం చూపుతున్నదని ప్రొఫెసర్లు అభిప్రాయపడ్డారు. ఆదివారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో అంతర్జాలం మాధ్యమంగా వాతావరణంలో మార్పులు మొక్కలు, ఇతర జీవజాతులపై వాటి ప్రభావాలు అనే అంశంపై జాతీయ సదస్సు జరిగింది. కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతీయ సదస్సులో దేశం నలుమూలల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు ఇతర వ్యవసాయ సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి అధ్యక్షత వహించిన ఈ సదస్సులో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శివాని కృష్ణ వాతావరణ పరిస్థితుల్లోని మార్పులు, మొక్కలు, జంతువుల పరస్పర సంబంధాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తున్నాయో వివరించారు. ప్రొఫెసర్ డాక్టర్ ముజాహిద్ మహమ్మద్ వాతావరణంలోని మార్పులు, మొక్కల పెరుగుదల పుష్ప ఉత్పత్తి, పంట దిగుబడిపై చూపించే నకారాత్మక ప్రభావాలను సోదాహరణంగా వివరించారు. సదస్సు సమన్వయకర్తగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు కృష్ణవేణి, వ్యాఖ్యాతగా ఏపీ గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చైతన్య చరకన, సాంకేతిక సహాయాన్ని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల హిందీ అధ్యాపకులు డాక్టర్ పద్మారాణి అందజేశారు.

---

7:22 LTE

epaper.sakshi.com

సాక్షి

Learn More

...పి, కొప్పుల సుగుణమ్మ, పర్ల మల్సూర్, భిక్షం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో సదస్సు

ఖమ్మం సహకారనగర్: డిగ్రీ కళాశాలలో క్లైమెంట్ చేంజ్‌పై సదస్సును ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. పలు యూనివర్సిటీల అధ్యాపకులు తదితరులు పాల్గొని సూచనలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## వాతావరణ మార్పుపై జాతీయ సదస్సు

ఖమ్మం ఖానాపురంహవేలి, జూన్ 11: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ
కళాశాలలో ఆదివారం వాతావరణ మార్పుపై అంతర్జాల జాతీయ సదస్సు
నిర్వహించారు. వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ
జాతీయ సదస్సులో దేశం నలుమూలల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు
ఇతర వ్యవసాయ సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు కళాశాల
ప్రిన్సిపాల్ డాక్టర్ జి.పద్మావతి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో హర్యా
నాలోని అశోక యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శివాని కృష్ణ
వాతావరణ పరిస్థితుల లోని మార్పులు మొక్కలు జంతువుల పరస్పర
సంబంధాలపై ఏ విధమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయో వివరించారు.
పుదుచ్చేరిలోని భారతీ దాసన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్
ప్రొఫెసర్ డాక్టర్ ముజాహిద్ మహమ్మద్ వాతావరణ లోని మార్పులు,
మొక్కల యొక్క పెరుగుదల పుష్ప ఉత్పత్తి పంట దిగుబడిపై చూపించే
నకారాత్మక ప్రభావాలను సోదాహరణంగా వివరించారు. ఈ జాతీయ సదస్సు సమన్వయకర్తగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం
అధ్యాపకులు పి.కృష్ణవేణి, వ్యాఖ్యాతగా ఆంధ్రప్రదేశ్‌లోని గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చైతన్య వ్యవహరించారు.

# విద్యాభివృద్ధికి చేయూతనివ్వాలి

ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ : విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్‌రావు తెలిపారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి .పద్మావతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్పొరేటర్ పసుమర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ రాకేష్ శ్రీరామ, తెలుగు విభాగం అధ్యాపకులు డా॥ మార్జి యానా, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ రామకుమారస్వామి, డా॥ కె. పద్మారాణి, పోట్ల కృష్ణవేణి, కె. ఇందిర, డా॥ చరిత్ర, రామారావు, శ్రీను, యాదగిరి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
21 Jun 2023 - Page 7

# ప్రభుత్వ మహిళా కళాశాలలో ఘనంగా విద్యా దినోత్సవం



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్ )** ప్రభుత్వ మహిళా కళాశాల ఖమ్మం నందు ఈరోజు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ పసుమర్తి రామమోహనరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,మహిళలకు సంబంధించిన పథకాలను అందిపుచ్చుకొని ఎదగాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషిని కొనియాడుతూ విద్యార్థులు సాధికారతను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా సాహితీ సాంస్కృతిక కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమెంటోలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రాకేష్ శ్రీరామ, తెలుగు విభాగం డాక్టర్ మార్జియాన, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామ కుమారస్వామి,డా.కె .పద్మారాణి పి. కృష్ణవేణి కె . ఇందిర, డా. చరిత్ర రామారావు,శ్రీను, యాదగిరి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.కార్పొరేషన్ కార్యాలయంలో జరిగన కాలేజీ అధ్యాపకుల ప్రిన్సిపాళ్ల సన్మాన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. పద్మావతి, కామర్స్ అధ్యాపకులు డా. పి. రాజిరెడ్డి జిల్లా మంత్రి పువ్వాడ, కలెక్టర్ ల చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్ అధ్యాపకులుగా సన్మానాన్ని పొందారు.

సూర్య
www.suryaa.com
12 Jun 2023 - Page 9
సోమవారం 12, జూన్ 2023

# ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో క్లైమేట్ చేంజ్ పై అంతర్జాల సదస్సు



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్ )** నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో క్లైమేట్ చేంజ్ పై అంతర్జాల జాతీయ సదస్సు అంతర్జాలం మాధ్యమంగా వాతావరణం లో మార్పులు మొక్కల ఇతర జీవజాతులపై వాటి ప్రభావాలు అనే అంశంపై జాతీయ సదస్సు జరిగింది. కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతీయ సదస్సులో దేశం నలుమూలల నుండి అధ్యాపకులు విద్యార్థులు ఇతర వ్యవసాయ సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి మాట్లాడుతూ నేడు ప్రజాజీవనంపై ఎంతో ప్రభావాన్ని చూపిస్తున్న వాతావరణం లో మార్పులు అనే అంశంపై సదస్సును నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ సదస్సులో హర్యానాలోని అశోక యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ శివాని కృష్ణ వాతావరణ పరిస్థితుల లోని మార్పులు మొక్కలు జంతువుల పరస్పర సంబంధాలపై ఏ విధమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయో వివరించారు పుదుచ్చేరిలోని భారతీ దాసన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ ముజాహిద్ మహమ్మద్ వాతావరణ లోని మార్పులు, మొక్కల పెరుగుదల పుష్ప ఉత్పత్తి మరియు పంట దిగుబడిపై చూపించే నకారాత్మక ప్రభావాలను సోదాహరణంగా వివరించారు. ఈ జాతీయ సదస్సు సమన్వయకర్తగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు పి కృష్ణవేణి, వ్యాఖ్యాతగా ఆంధ్రప్రదేశ్ లోని గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ చైతన్య చరకన మరియు సాంకేతిక సహాయాన్నిప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల హిందీ అధ్యాపకులు డాక్టర్ కే పద్మారాణి వ్యవహరించారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన ఉన్నత విద్యా జాయింట్ డైరెక్టర్ డా. జి. యాదగిరి



ఖమ్మంటౌన్,జులై05 (జనంసాక్షి) ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఉన్నత విద్యా జాయింట్ డైరెక్టర్ డా. జి. యాదగిరి సందర్శించారు. తరగతి గదులు, గ్రంథాలయం, ఐడిసి మరియు హెల్త్ సెంటర్ లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందంతో సమావేశమయ్యి కళాశాల సమస్యల గురించి తెలుసుకుని పరిష్కారాలను సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ డా. జి. పద్మావతి, సిహెచ్. వెంకటేశ్వర్లు, రాకేష్ శ్రీరామ, డా. కె. పద్మా రాణి, జి. హదస్సా రాణి, డా. విద్యాప్రవీన, పి. కృష్ణవేణి, జి. రామ కుమార స్వామి, ఆర్. ప్రవీణ్ కుమార్, కె. నర్సింహా రావు, కె. ఇందిర,డా. మార్జియానా ఇతర కళాశాల బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా కళాశాల ఖమ్మం నందు ఘనంగా విద్యా దినోత్సవం



ఖమ్మంటౌన్,జూన్20(జనంసాక్షి)

ప్రభుత్వ మహిళా కళాశాల ఖమ్మం నందు ఈరోజు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి జెండాను ఆవిష్కరించారు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ రామమోహనరావు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మహిళలకు సంబంధించిన పథకాలను అందిపుచ్చుకొని ఎదగాలని కోరారు కళాశాల ప్రిన్సిపల్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషిని కొనియాడుతూ విద్యార్థులు సాధికారతను సాధించాలని సూచించారు ఈ సందర్భంగా సాహితీ సాంస్కృతిక కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమెంటోలు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీ సిహెచ్ వెంకటేశ్వర్లు ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రాకేష్ శ్రీరామ తెలుగు విభాగం డాక్టర్ మార్జియాన ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామ కుమారస్వామి,డా.కె .పద్మారాణి పి. కృష్ణవేణి కె . ఇందిర, డా. చరిత్ర రామారావు,శ్రీను, యాదగిరి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగే కాలేజీ అధ్యాపకుల మరియు ప్రిన్సిపాళ్ల సన్మాన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. పద్మావతి, ఇంకా కామర్స్ అధ్యాపకులు డా. పి. రాజిరెడ్డి జిల్లా మంత్రి పువ్వాడ, కలెక్టర్ ల చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులుగా సన్మానాన్ని పొందుతున్నారు.

## మహిళలకు న్యాయ సమానత్వం అవసరం




మాట్లాడుతున్న జడ్జి ఆశారాణి

**ఖమ్మం లీగల్:** మహిళలకు ఆర్థిక, సాంఘిక, రాజకీయ, న్యాయ సమానత్వం అవసరమని మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.ఆశారాణి తెలిపారు. ఖమ్మంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం మహిళా సమానత్వ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సమావేవంలో జడ్జి పలు చట్టాలు, సమానత్వపు హక్కుపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారతా విభాగం కన్వీనర్ డాక్టర్ విద్యాప్రవీణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రాకేష్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లుతో పాటు డాక్టర్ మార్జియానా, డాక్టర్ రాజిరెడ్డి, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో మహిళ సమానత్వ దినోత్సవం




**ఖమ్మం (ఫాస్ట్ న్యూస్)**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మంలో కళాశాల ప్రిన్సిపల్ డా. జి పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన మహిళా సమానత్వ దినోత్సవానికి ఫస్ట్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కె. ఆశా రాణి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జి. పద్మావతి మహిళా సమానత్వ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.

ముఖ్యఅతిథి ఫస్ట్

సీనియర్ సివిల్ జడ్జ్ ఆశా రాణి గారు మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక సాంఘిక,రాజకీయ,న్యాయ సమానత్వం అవసరం అన్నారు . వరకట్న నిషేధ చట్టం,ప్రివెన్షన్ అండ్ ప్రొటెక్షన్ అఫ్ సెక్సువల్ హెరాస్మెంట్ యాక్ట్,మెటర్నిటీ లీవ్ యాక్ట్,సమాన పనికి సమాన వేతనం హక్కు,సమానత్వపు హక్కు గురించి తెలియజేసే ఆర్టికల్ 14 గురించి,ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టాలను వివరించారు.న్యాయ శాఖ, కార్యనిర్వాహక శాఖ,శాసన శాఖల ప్రాధాన్యతను తెలియజేశారు.హక్కుల గురించి ప్రశ్నించే ముందు ప్రతి ఒక్కరూ బాధ్యతలను తెలుసుకోవాలని హితబోధ చేశారు.విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఆద్యంతమూ ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమంలో మహిళా సాధికారతా విభాగం కన్వీనర్ డా. విద్యా ప్రవీణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రాకేష్, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు,డా.మార్జియానా,డా. రాజిరెడ్డి,రాంకుమార్,హదసా రాణి,పద్మారాణి,ఇందిర,చరిత్ర, కవిత,విద్యార్థినులు పాల్గొన్నారు.

ఫాస్ట్ న్యూస్

Fast News Page 4 27 Aug 2023
https://epaper.fastnewstelugu.net/clip/3494

## మహిళా డిగ్రీ కళాశాలను పరిశీలించిన జేడి





**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను బుధవారం ఉన్నత విద్య జాయింట్ డైరెక్టర్ డా|| జి.యాదగిరి సందర్శించారు. తరగతి గదులు, గ్రంథాలయం, ఇడిసి, హెల్త్ సెంటర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో సమావేశమై కళాశాల సమస్యలను తెలుసుకుని పరిష్కారాలను సూచించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా|| జి. పద్మావతి, సిహెచ్ వెంకటేశ్వర్లు, రాకేష్ శ్రీరామ, డా|| కె. పద్మారాణి, జి. హదస్సా రాణి, డా|| విద్యా ప్రవీణ, పి. కృష్ణవేణి, జి. రామకుమార స్వామి, ఆర్. ప్రవీణ్‌కుమార్, కె. నర్సింహారావు, కె. ఇందిర, డా|| మార్జియానా, కళాశాల బృందం పాల్గొన్నారు.

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
జనంసాక్షి
www.janamsakshi.org

గొప్ప పేరు తేవాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, హాకీలో దేశాన్ని ఉన్నత స్థానంలో నిలిపిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడల దినోత్సవంగా

ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు, అన్ని క్రీడా ప్రా%శీ%గణాల్లో కిట్స్ అందుబాటులో ఉంచుతున్నట్లు, వీటిని సద్వినియోగం



## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో దోస్త్ స్పెషల్ ఫేస్ అడ్మిషన్ ప్రారంభం




ఖమ్మం టౌన్, ఆగస్టు29:(జనంసాక్షి)
డిగ్రీలో చేరడానికి దోస్త్ స్పెషల్ ఫేస్ అడ్మిషన్ ప్రక్రియ ఆగస్టు 28వ తేదీన ప్రారంభం అయినది. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సీటు పొందాలనుకునే విద్యార్థినిలు 400 రూపాయలతో దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి సెప్టెంబర్ 4వ తారీఖు వరకు గడువు ఉన్నది అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి గారు ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ కొరకు కళాశాలకు వచ్చి దోస్త్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రిన్సిపాల్ గారు తెలిపారు.

ఆదివారం 27 ఆగష్టు 2023

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో మహిళా సమానత్వ దినోత్సవం




ఖమ్మం అర్బన్,ఆగస్ట్26(జనంసాక్షి)
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం లో కళాశాల ప్రిన్సిపల్ డా.జి పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన మహిళా సమానత్వ దినోత్సవానికి ఫస్ట్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కె. ఆశా రాణి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జి. పద్మావతి మహిళా సమానత్వ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యఅతిథి ఫస్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ ఆశా రాణి మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక సాంఘిక ,రాజకీయ, న్యాయ సమానత్వం అవసరం అన్నారు . వరకట్న నిషేధ చట్టం , ప్రివెన్షన్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ సెక్సువల్ హెరాస్మెంట్ యాక్ట్ , మెటర్నిటీ లీవ్ యాక్ట్, సమాన పనికి సమాన వేతనం హక్కు సమానత్వపు హక్కు గురించి తెలియజేసే ఆర్టికల్ 14 గురించి, ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టాలను వివరించారు. న్యాయ శాఖ, కార్యనిర్వాహక శాఖ, శాసన శాఖల ప్రాధాన్యతను తెలియజేశారు. హక్కుల గురించి ప్రశ్నించే ముందు ప్రతి ఒక్కరూ బాధ్యతలను తెలుసుకోవాలని హితబోధ చేశారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఆద్యంతమూ ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమంలో మహిళా సాధికారతా విభాగం కన్వీనర్ డా. విద్యా ప్రవీణ, ఐక్యూ ఏ సీ కోఆర్డినేటర్ రాకేష్, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, డా. మార్జియానా , డా. రాజిరెడ్డి, రాంకుమార్, హదసా రాణి , పద్మా రాణి, ఇందిర, చరిత్ర, కవిత, విద్యార్థినులు పాల్గొన్నారు.

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
జనంసాక్షి
www.janamsakshi.org

ప్రసాద,కొత్తా
రెడ్డి శీలం
ట కోటారెడ్డి,
రాజీ సర్పంచ్
రావు, పిచ్చ

లో ప్రభుత్వం ఎదుర్కోవాల్సి ఉంటుంది అన్నారు.. స్వయంగా ఈ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు అసెంబ్లీ సాక్షిగా

సాజిత్,నిరుద్యోగులు సతీష్,నారాయణ,రత్నాకర్, ఉష, అనూష, సంధ్య,తదితరులు పాల్గొన్నారు..



## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినికి ఎం.ఎస్.సి. జంతుశాస్త్రం లో ఉత్తమ ర్యాంక్

ఖమ్మం టౌన్,,ఆగస్టు30(జనంసాక్షి) ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం నందు బి.ఎస్.సి. చదువుతున్న విద్యార్థిని భూక్యా శ్రీచందన పి. జి. జంతుశాస్త్రం విభాగం లో తెలంగాణా రాష్ట్రం నిర్వహించిన పోటీ పరీక్ష యందు 59 వ ర్యాంకు ను సాధించింది. ఇందుకు గాను విద్యార్థిని ప్రోత్స హిస్తూ కళాశాల ప్రధానాచార్యులు డా. జి. పద్మావతి ప్రశంసించారు. జంతు శాస్త్ర విభాగాధిపతి రాంకుమార్ విద్యార్థినిని సత్కరించారు. ఈరోజు కార్యక్రమం లో ఐక్యూఏసి కో ఆర్డినేటర్ రాకేష్, కృష్ణవేణి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



నవతెలంగాణ



## పుస్తక ప్రదర్శన సందర్శన

**నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్**

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో తెలంగాణ పబ్లిషింగ్ హౌస్ నిర్వహిస్తున్న బుక్ రీడర్స్ క్లబ్ పుస్తక ప్రదర్శనను ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులతో బుక్ రీడర్స్ క్లబ్ నిర్వాహకులైన అధ్యాపకులు పి.కృష్ణవేణి, డా. కే.పద్మారాణి, డా. జి.విద్యా ప్రవీణతో కలిసి కేంద్ర గ్రంథాలయంలో తెలంగాణ పబ్లిషింగ్ హౌస్ బుక్ రీడర్స్ క్లబ్ పుస్తక ప్రదర్శనను సందర్శించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు కలిసి అత్యధికంగా రూ.4వేల విలువైన పుస్తకాలను కొనుగోలు చేశారు.

Date: 01/09/2023, Edition: KHAMMAM, Page: 5
Source : https://epaper.navatelangana.com/

## తెలుగు భాషను పరిరక్షించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డా.సత్యనారాయణ

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: తెలుగు భాషకు ఆదరణ తగ్గటం ఆందోళనకరమని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తొలుత గిడుగు రామమూర్తి చిత్రపటానికి నివాళి అర్పించారు. తెలుగు భాషను పరిరక్షించుకోవాలని సూచించారు. తెలుగు భాష వికాసం, సంస్కృతి వైభవాన్ని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ జి.పద్మావతి, వైస్ ప్రిన్సిపల్ సీహెచ్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు విద్యాప్రవీణ, మార్గియానా, రాకేశ్ శ్రీరామ పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణ ర్యాలీ



ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

**ఖమ్మం సిటీ బ్యూరో, అక్టోబర్ 31(ప్రభన్యూస్) :** లయన్స్‌క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం నగరంలో ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్గించారు. క్లబ్ అధ్యక్షుడు తూములూరి లక్ష్మీ నర్సింహారావు సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు 200 మందికి పైగా పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. సామాజిక చైతన్యం కల్గించేకార్యక్రమంలో భాగంగా క్లబ్ అధ్యక్షుడు తూములూరి లక్ష్మీనర్సింహారావు అధ్యక్షతన గాంధీచౌక్‌లో గాంధీజీ విగ్రహం సాక్షిగా విద్యార్థినిలచేత ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.పద్మావతి, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ పోట్ల కృష్ణవేణి, పీఓ డాక్టర్ కె.పద్మావతిల సారధ్యంలో త్రీటౌన్ ఏరియాలో భారీ ర్యాలీ, గాంధీచౌక్‌లో గాంధీజీ విగ్రహం వద్ద మానవహారం, ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి చైతన్యం కల్గించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు తూములూరి లక్ష్మీనర్సింహారావు, సెక్రటరీ డాక్టర్ డి.పూర్ణచందర్‌రావు, 37వ కార్పొరేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని క్రిష్ణారావు, పర్యావరణ ప్రేమికులు కడవెండి వేణుగోపాల్, ట్రెజరర్ బిజ్జాల ఈశ్వర్‌రావు, జెడ్సీ కల్వకుంట్ల గోపాల్‌రావు తదితరులు మాట్లాడారు. ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పెనుగొండ శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.రాఘవరెడ్డి, కొంకిమళ్ల విశ్వేశ్వరరావు, కుంచకర్ర నగేష్, జంగిలి రమణ, ఎ.గోవర్ధన్‌రావు, అతిమాముల జయప్రకాష్, ఆర్. జనార్ధన్‌గుప్తా, వివి సుబ్బారావు, బజ్జూరి రమణారెడ్డి, సూరినేటి మల్లేశం, చాంబర్ దిగుమతి శాఖ అధ్యక్షులు దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, సోమారపు సుధీర్‌కుమార్, కందిబండ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



# బాలబాలికలను వేధిస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ పూజ

**• అడిషనల్ డీసీపీ పూజ**

నవతెలంగాణ-ఖమ్మంటౌన్

బాలబాలికలను మానసికంగా, శారీరకంగా హింసించినా, లైంగికదాడికి పాల్పడినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పూజ ఇంజారపు హెచ్చరించారు. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా చైల్డ్‌లైన్ 1098 ఆధ్వర్యంలో 6వ రోజు ఖమ్మంలోని ప్రభుత్వ జూనియర్ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ర్యాలీని అడిషనల్ డీసీపీ పూజతో పాటు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వినోద్‌కుమార్, షీ టీమ్ ఇన్‌ఛార్జ్, సీఐ అంజలి సంయుక్తంగా ప్రారంభించారు. బాల బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండిస్తూ ప్రపంచ బాలలపై హింస వ్యతిరేక దినోత్సవంగా పింక్ డే ర్యాలీనికళాశాల నుంచి గాంధీచౌక్ చౌరస్తా వరకు నిర్వహించారు. ప్లకార్డులను ప్రదర్శించి నినాదాలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పూజ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో బాలలపై, మహిళలపై అనేక రకాలుగా హింస, దాడులు పెరిగిపోతున్నాయన్నారు. అందువల్ల బాలలు, స్త్రీలు మానసికంగా ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ఖాళీ సమయాల్లో టీవీ, సెల్‌ఫోన్‌తో కాలక్షేపం చేయకుండా క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. దీని ద్వారా స్వీయరచన విధానాలు తెలుస్తాయని వివరించారు. గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన పెంచుకుంటే ఎవరైనా ఇష్టం లేకుండా తాకినా, ఇబ్బంది పెట్టినా వెంటనే తల్లిదండ్రులకుగానీ, ఉపాధ్యాయులకుగానీ, షీ టీమ్‌కి గానీ, చైల్డ్‌లైన్ 1098కి గానీ, డయల్ 100కిగానీ డయల్‌చేసి రక్షణ పొందొచ్చని వివరించారు. ఇలా ఫోన్ చేసిన వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతారని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను గమనిస్తూ, వారి నడవడికను అవగతం చేసుకోవడం ముఖ్యమని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వినోద్ కుమార్ మాట్లాడుతూ బాలికలు చదువుకునే వయసులో ప్రేమ పేరుతో మోసం చేసే వారి పట్ల ఆకర్షితులైతే బంగారు జీవితాన్ని చేతులారా నాశనం చేసుకున్నవారవుతారని హెచ్చరించారు. హింసకు, అత్యాచారాలకు గురైన బాలలు, మహిళలకు సత్వర న్యాయ సహాయం అందేలా బాలల స్నేహ పూరిత జిల్లా న్యాయ సేవాధికార సేవలను జిల్లా న్యాయ స్థానంలో అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇన్‌ఛార్జ్ అంజలి, చైల్డ్ లైన్ 1098 సమన్వయకర్త కె.శ్రీనివాస్, టీమ్ మెంబర్స్ విజయ్ కుమార్, హరి ప్రసాద్, ధనలక్ష్మి, అనూష, భారతి, షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
Estd : 2002
www.janamsakshi.org

కళాశాల ప్రిన్సిపాల్ మేడమ్ ఈశ్వరి గారు, విద్యార్థులు పాల్గొన్నారు



# పుస్తక ప్రదర్శనను సందర్శించిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు

ఖమ్మం ఆర్సి,ఆగస్ట్31(జనంసాక్షి)

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బుక్ రీడర్స్ క్లబ్ నేడు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో తెలంగాణ పబ్లిషింగ్ హౌస్ నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శనను సందర్శించారు. బుక్ రీడర్స్ క్లబ్ నిర్వాహకు లైన అధ్యాపకులు పి. కృష్ణవేణి, డా. కే. పద్మారాణి మరియు డా. జి విద్యా ప్రవీణలు విద్యార్థులతో పాటు సందర్శించారు.. విద్యార్థులు ఒక గంట పాటు ప్రదర్శనలో గల పుస్తకాలు అన్నిటినీకుతూహలంతో పరిశీలించి వాటి శీర్షికలను రచయితల పేర్లను చదివి తెలుసుకున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు అత్యధికంగా రూ.4000 విలువైన పుస్తకాలను కొనుగోలు చేశారు. ప్రదర్శన అనంతరం జ్ఞాపకశక్తి పరీక్ష (మెమోరి టెస్ట్) నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలో అత్యధికంగా 60 పుస్తకాల పేర్లను గుర్తుంచుకొన్న ఎం. అంకిత ఎంపీసీఎస్. ఫైనల్ ఇయర్ ప్రథమ స్థానంలో నిలిచింది. అధ్యాపకులు అంకితకు శ్రీశ్రీ "మహాప్రస్థానాన్ని" బహుమతిగా అందజేశారు. విద్యార్థులలో పుస్తక పఠనాభిలాషను పెంపొందిస్తున్న బుక్ రీడర్స్ క్లబ్ ను, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.పద్మావతి ప్రత్యేకంగా అభినందించారు.





# గణతంత్ర కవాతు తుది శిబిరంలో చోటు

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: దిల్లీలో జరిగే ప్రతిష్ఠాత్మక గణతంత్ర దినోత్సవ కవాతులో పాల్గొనే జట్టు తుది శిబిరంలో ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని జి.హిమబిందు అర్హత సాధించారు. కళాశాలలో బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్న హిమబిందు చురుకైన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్‌గా ఎదిగారు. కవాతులో పాల్గొనే జట్టు కోసం వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల్లో నిర్వహించే శిబిరాల్లో పాల్గొని తనను తాను నిరూపించుకుంటూ జాతీయ స్థాయిలో జరిగే తుది శిబిరానికి చేరారు. దిల్లీలో ఈనెల 30న నిర్వహించే శిబిరంలో ప్రతిభ చూపితే కవాతులో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ కె పద్మారాణి, పి.కృష్ణవేణి, అధ్యాపక బృందం హిమబిందును అభినందించారు.



హిమబిందును అభినందిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి